


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 28 జూన్ 2024 పేజీలు 8

## సర్వసభ్య సమావేశంలో...
# పాల్గొన్న ఎమ్మెల్యే




కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలంలో ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక శాఖ అధికారులను నిబద్ధతో పని చేయాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు ఇక నుండి ఆకస్మిక తనిఖీ లు ఉంటాయి అని విధుల్లో జాగ్రత్త గా పని చేసుకోవాలని అన్నారు ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయకూడదని వసూలు చేసినట్టు తెలిస్తే సహించబోమని అన్నారు. ఎవరైనా భూములు కబ్జా చేసేతే వారిని ఎట్టి పరిస్థితిలో వదలను అని అన్నారు ప్రభుత్వ భూమి ని రికార్డులు తారుమారు చేసి ఎవరెవరో పేర్ల మీద ధరణి లో ఎక్కించారని వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పదవీకాలం పూర్తయిన ఎంపీపీ జడ్పీటీసీ ఎంపీటీసీ లను శాలువా కప్పి సన్మానించినా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నరసింహారెడ్డి ఎంపీపీ సుశీల అంజయ్య జిల్లా కోఆప్షన్ నెంబర్ ఆలీ వివిధ గ్రామాల ఎంపిటిసిలు అధికారులు ప్రజా పతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు





# ధరణి పెండింగ్ దరఖాస్తులను
## పరిష్కరించాలి
### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



వివరాలు 4లో

# సూర్య, ఎఫెక్ట్
# గ్రామాలన్ని శుభ్రం

- పారిశుద్ధ్యం తొలగించాల్సిందే
- అపరిశుభ్రం కనిపించవద్దు
- ప్రజలు పరిశుభ్రత పాటించాలి
- కార్యదర్శులకు ఎంపీడీఓ ప్రత్యేక ఆదేశాలు



వివరాలు 5లో

# టీబి రహిత జిల్లాగా...
# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### : టిబి నివారణ అధికారి డాక్టర్ జి రాజేశ్వరి

### టీబీ నివారణ పై సమన్వయ కమిటీ సమావేశం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి జిల్లాలో టీబీ రహిత జిల్లాగా మార్చడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా టిబి నివారణ అధికారి డాక్టర్ జి రాజేశ్వరి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం సంగారెడ్డి లోని ఆరోమా రెస్టారెంట్ లోని కాన్ఫిరెన్స్ హాల్ జరిగిన జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో టిబి నివారణ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లో టిబి నివారణ అధికారి డాక్టర్ జి రాజేశ్వరి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి లు జిల్లాలో టీ బి నివారణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది ద్వారా ప్రజలకు టీబి పట్ల అవగాహన కల్పించి టీబి నివారణకు తమవంతుసహకారాన్నిఅందిస్తామని జిల్లా సంక్షేమాధికా

వివరాలు 3లో

# తూప్రాన్‌లో కోర్టు ఏర్పాటుకు భవనం పరిశీలన

### తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణానికి మంజూరైన జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడిషినల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏర్పాటు కోసం భవనాన్ని పరిశీలించిన తూప్రాన్ ఆర్డీవో మార్చి14 మంజూరు కాగా గురువారం తూప్రాన్ పట్టణంలోని పుట్టకోటలో హాస్టల్ భవనాన్ని కోర్టు కోసం పరిశీలించారు, వీటిలో మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్, తూప్రాన్ ఎమ్మార్వో విజయలక్ష్మి, ఆర్ ఐ నాగరాజ, కౌన్సిలర్లు రవీందర్



గుప్తా, ఎస్సై శివానందం, మున్సిపల్ ఆర్ ఐ రమేష్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

## కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ పరిధిలోని.బొంబాయ్ కాలనీ లో గల కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి.ఎచ్.ఎం.సి నిధుల నుంచి సుమారు రూ.1 కోటి 69లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తు న్నట్లు తెలిపారు.వారు కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ పనుల్లో వేగం పెంచాలని, బస్తీవాసులకు ఉపయోగపడే విధంగా నిర్మాణ పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఏ శుభకార్యమైనా కమ్యూనిటీ హాల్ నిర్వహించుకునే విధంగా దీనిని తీర్చిదిద్ద నున్నట్లు,పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ ఎ.ఈ చంద్రశేఖర్,ఔంఅ ఇంజనీర్ శ్రవణ్, సర్కిల్ యువత ప్రెసిడెంట్ నరసింహ, మైనారిటీ సెక్రెటరీ గౌస్,బి.అర్.ఎస్ సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్ , కుటుబుద్దీన్, శ్యామ్,కాంట్రాక్టర్ వెంకట్రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మిషన్ భగీరథ సర్వే



పెద్దశంకరంపేట : మండలంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు సక్రమంగా సరఫరా అవుతుందా లేదా అనే అంశంపై గ్రామకార్యదర్శులు సర్వే చేపడుతున్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి లబ్దిదారుడి ఆధార్, నల్లాను పరిశీలించి ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నారు. శనివారం లోగా సర్వేను పూర్తి చేయనున్నట్లు ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా తెలిపారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

### హోమం నిర్వహిస్తున్న వేద బ్రాహ్మణులుసీతారామ స్వామికి ప్రత్యేక అలంకరణ

పుల్కల్, మేజర్ న్యూస్; మండలంలోని పెద్దారెడ్డిపేట గ్రామంలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగాయి. ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి 108 కలుశాలతో లక్ష్మణ సమేత సీతారాములను అభిషేకం చేసి లక్ష పుష్పాలతో అర్చన చేశారు. అనంతరం వేద బ్రాహ్మణుల అధ్వర్యంలో జోగిపేట శ్యామ్ ప్రసాద్ దంపతులు హోమం నిర్వహించి, సీతారాముల కళ్యాణం జరిపించారు. ఈ ఉత్సవాలకు హాజరైన భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అలయ కమిటి తగిన ఏర్పాట్లు చేశారు. మంతుర్ దుర్గయ్య అధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి రెడ్డి, అంజయ్య, అనంతం, శివరత్నం,సుభాష్ చందర్, రమేష్ పాటిల్, సుభాష్, మల్లేశం, ఆంజనేయులు, రాంచందర్, తదితరులు ఉన్నారు.



## కిష్టాపూర్ లో ప్రమాదవ శాస్తూ మృతి చెందిన కుటుంబాలకు చెక్కులు పంపిణీ

### నియోజకవర్గంలో 93 వేల సభ్యతాలు వాటిలో 234 మంది చనిపోయిన కుటుంబాలకు రెండు లక్షల చొప్పున పంపిణీ

మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్, వంటేరు ప్రతాప్ రెడ్డి,



తూప్రాన్, మేజర్ న్యూస్ : .కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రెండులక్షల వరకు రుణమాఫీ అనేది అంతా ఉత్తుత్తి మాటలేనని, రైతుల పంట రుణాలు లక్ష, లక్షన్నర కన్నా మించవని బీఆర్ఎస్ పార్టీ నేత ఎఫ్డిసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. గజ్వేల్ నియోజక వర్గంపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష గట్టి 170 కోట్ల ను మంజూరు చేసి ప్రోసిడింగ్ ఇచ్చిన పనులను పెండింగులో పెట్టిందని, గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు సొంత ఎజెండాతో పనిచేస్తూ ప్రజల గురించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గురువారం తూప్రాన్ మండలం కిష్టాపూర్ లో ప్రమాదవశాత్తు మృతిచెందిన పిట్ల వెంకటయ్య, పిట్ల బాలేష్ అనే పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ భీమా కింద చెరో 2లక్ష రూపాయల చొప్పున మంజూరైన చెక్కులను వారి భార్యలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంతోష్ రెడ్డి,పార్టీ నాయకులు సత్యనారాయణ గౌడ్, కిష్టారెడ్డి, మల్లారెడ్డి, శ్రీశైలం , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, నరసింహారెడ్డి, మన్నె రమేష్, నర్సింలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్





రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం 3వ బ్లాక్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను నేటితో పరిష్కరిస్తున్న స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .జలమండలి అధికారులతో చేర్చించి సుమారు 6.60 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పనులు ప్రారంభం అయినా సందర్భంగా ఈరోజు కార్పొరేటర్ బస్తి వాసులతో జరుగుతున్న పనులను పరిశీలించి ఎక్కడ స్లోప్ లేకుండా పైప్ లైన్ వెయ్యకుండా చూడాలి అని కాంట్రాక్టర్ కు ఆదేశించడం జరిగింది.అలాగే స్థానికుల వినత మేరకు కొద్దిపాటు దూరంలో నూతన పైప్ లైన్ వేయిస్తా బస్తి లో ఉన్న అన్ని డ్రైనేజీ సమస్యలు తొలగుతాయి అని కార్పొరేటర్ బస్తి వాసులు తెలుపడంతో వెంటనే జలమండలి మేనేజర్ జనార్దన్ గారితో ఫోన్ లో మాట్లాడి వారు కోరిన విదంగా పైప్ లైన్ వెయ్యాలి అని ఆదేశించడం జరిగింది.వారితో అప్పల భాస్కర్,రాములు యాదవ్,అప్పల జంగయ్య,అప్పల సత్తయ్య,తల్వార్ సత్తి,ప్రభు,కురుమ శ్రీను,మహేందర్ యాదవ్ తదితరులు.

# మనోహరబాద్ ఎస్ఐగా సుభాష్ గౌడ్

తూప్రాన్ మేజర్ న్యూస్ : మనోహరబాద్ పోలీస్ ఎస్. ఐ గా సుభాష్ గౌడ్ నియామకమయ్యారు.ఇక్కడ పనిచేస్తున్న కరుణాకర్ రెడ్డి ని బదిలీ చేస్తూ బుదవారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. సుభాష్ గౌడ్ కామారెడ్డి లో వీఆర్ నుంచి ఇక్కడకు రాగా కరుణాకర్ రెడ్డి మెదక్ వీఆర్ కు వెళ్లారు. సుభాష్ గౌడ్ గురువారం పదవీ బాధ్యతలను చేపట్టారు.





సూర్య

శుక్రవారం 28 జూన్ 2024

# టీబి రహిత జిల్లాగా... ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి...

రిణి కె.లలిత కుమారి తెలియజేశారు . గ్రామాలలో టీబి నివారణ కోసం అంగన్వాడి కార్యకర్తల సహకారంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఆధ్వర్యంలో టి బి నివారణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు మెప్మా పీడీ గీత తెలిపారు. జిల్లాలోని పరిశ్రమలు, వ్యాపార సంస్థలు గ్రామాలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో టీబీ నివారణ అవగాహన కార్యక్రమాలు విస్తృతస్థాయిలో చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. టీబి అలెర్ట్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాల గురించి ఆ సంస్థ ప్రతినిధులు పరస పురుషోత్తం వై ఎలీషా బాబు తెలియజేశారు. ఇండస్ట్రీలో పని చేస్తున్న కార్మికులకు అవగాహన కల్పించి పరిశ్రమలు టీబి నివారణకు దోహదపడుతున్నాయని అన్నారు.అన్ని శాఖల అధికారులు టిబి నివారణ కోసం పనిచేయాలని సూచించారు రిసోర్స్ పర్సన్ లకు టీబీ నివారణ కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వీరు గ్రామాలలోకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని పూర్తిస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ను డిస్ట్రిక్ట్ ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ శ్రీకాంత్ లు సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి సుమన వివిధ ఇండస్ట్రియల్ ప్రతినిధులు సంతోష్ పాస్కో హెచ్ఆర్ ఎంఎస్ఎన్ ఇండస్ట్రీస్ లక్ష్మయ్య ,సౌమ్య,, లప్లీ యూనివర్సిటీ ప్రతినిధులు గిరి వంశీకృష్ణ శశాంక్ ఇది అలర్ట్ ఇండియా ప్రతినిధులు పరస పురుషోత్తం వై ఎలిషా బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం చిలిపిచేడు మండలంలో అగ్రో రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు

ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్ను మరియు గోదాంలోని ఎరువుల నిలువలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నావని ఎలాంటి కొరత లేదని తెలిపారు.జిల్లావ్యాప్తంగా యూరియా 10168 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 704 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 4417 మెట్రిక్ టన్నులు, పొటాష్ 373 మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్పేట్ 285 మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 15947 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు.ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు.ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశ్ చారి



జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టయ్య పల్లి లోని గంధం పార్కులో ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశ్ చారి ఆధ్వర్యంలో వివేకానంద హై స్కూల్ గండిమైసమ్మ కు చెందిన విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గంధం పార్కులో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్యం కారణంగా ఈ ప్రాంతం కలుషితం అయిందని అందుకొరకే చెట్ల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని చెట్లను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకట్, వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం,అభివృద్ధి అంశాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులను కలుస్తాం

**అడ్వకేట్ దండే రమాకాంత్ నేడు మంత్రి,ఎమ్మెల్యే,పిసిబి అధికారులను కలవనున్న కాజీపల్లి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు**



జిన్నారం మేజర్ న్యూస్:కాలుష్య సమస్యపై నేడు బీరంగూడ సనత్ నగర్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను కలిసి వినతి పత్రాలను అందజేయనున్నట్లు కాజిపల్లి గ్రామస్తుడు అడ్వకేట్ దండే రమాకాంత్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. కాజిపల్లి పారిశ్రామికవాడలోని రాసాయన వ్యర్థ జలాల నిల్వ సంపు సామర్థ్యాన్ని పెంచేలా చూడాలని అధికారులను కోరుతామన్నారు.గ్రామస్తులతో పాటు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో అధికారులను కలుస్తామన్నారు.అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో భాగంగా మంత్రిని, ఎమ్మెల్యేను కలిసి అభివృద్ధి పనులను చేపట్టాలని విజ్ఞప్తి చేస్తామన్నారు. కాలుష్యంతో పూర్తిగా వెనుకబడ్డ కాజీపల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధిలోకి తీసుకురావాలని ప్రజా ప్రతినిధులకు వినతులు అందజేస్తామన్నారు.కార్యక్రమంలో కాజిపల్లి గ్రామస్తులు,కుమార్ యాదవ్, శ్రవణ్ పటేల్,మహేష్, హుస్సేన్, భరత్, కిరణ్ కుమార్, మాధవ్, రియాజ్, అభిమన్యు, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణ పురపాలక సంఘం పాలకవర్గ సాధారణ సమావేశం

**– పాల్గొన్న సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పురపాలక సంఘం పాలకవర్గం సాధారణ సమావేశం సాదాసీదాగా సాగింది. చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ అధ్యకతన గురువారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరయ్యారు. ఇట్టి సమావేశంలో సభ్యులు పలు అంశాలపై చర్చించి తీర్మానం చేశారు పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని కుక్కలను తొలగించాలని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వార్డులలో నెలకొన్న సమస్యల గురించి చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా వర్షాకాలం దుష్ట వ్యాధులు ప్రబలించకుండా వార్డులలో పరిశుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పట్టణంలో ఎక్కడ కూడా నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా వైస్ చైర్మన్ చింతా గోపాల్ కౌన్సిల్ సభ్యులు కోఆప్షన్ మెంబర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వనమహోత్సవనాకి ఏర్పాట్లు



పెద్దశంకరంపేట సూర్య మేజర్ న్యూస్ : త్వరలో ప్రారంభం కానున్న వనమహోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలు, రహదారులకు ఇరువైపులా చెట్లను నాటేందుకు ఉపాధిహామీ కూలీలతో గుంతలు తీసే పనులు చేపడుతున్నారు. ఆయా గ్రామాలలో ఈజీఎస్ సిబ్బంది పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆయా పనులను ఈజీఎస్ ఏపిఓ నవాజుద్దిన్ గురువారం పరిశీలించారు.

# వైయస్సార్ కాలనీలో పర్యటించిన మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్లను మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి గురువారం స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని రోడ్లను నాణ్యత గా నిర్మించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాలనీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని బాల్ రెడ్డి స్థానికులకు భరోసా కల్పించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాయుడు, కాలనీవాసులు నబి తదితరులు పాల్గొన్నారు.



# పదవీవిరమణ పొందిన నెలలోనే పింఛను పత్రాలు

## – ప్రాంతీయ భవిష్యనిధి కమీషనర్ విశాల్ అగర్వాల్




పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు ప్రాంతీయ కార్యాలయం ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ తమ చందాదారులకు, పింఛనుదారులకు చేరువయ్యేటట్లు ప్రతి నెల ప్రయాస్ పథకంలో భాగంగా పదవీవిరమణ పొందిన నెలలోనే చందాదారులకు పింఛను పత్రాలను మంజూరు చేస్తుందని ప్రాంతీయ భవిష్య నిధి కమిషనర్ విశాల్ అగర్వాల్ తెలిపారు. జూన్ నెలలో భాగంగా 30 మందికి పింఛన్లు మంజూరు చేయగా అందులో 11 మందికి పింఛను మంజూరు పత్రాలను గురువారం మదీనగూడ లోని మై హోం జ్యువెల్ అపార్ట్మెంట్ టవర్స్ వెల్ఫేర్ అసోసియషన్ ప్రాంగణంలో నిర్వహించిన నిధి ఆప్కె నికట్ 2.0 కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్యాలయ పరిధిలోని వేర్వేరు పరిశ్రమలలో పని చేసి రిటైర్ అయిన చందాదారులు తమ పింఛను మంజూరు పత్రాలను అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ప్రాంతీయ భవిష్య నిధి కమిషనరు విశాల్ అగర్వాల్ మాట్లాడుతూ... యాజమాన్యాలు, చందాదారులు తమకు పింఛను దరఖాస్తు ఫారమ్ తో పాటుగా ఇతర సంబంధిత పత్రాలు జతచేసి సకాలంలో అందజేసిన ఎడల వారికి రిటైర్ అయిన నెలలోనే పింఛను మంజూరు పత్రాలను అందజేయడానికి తమ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎన్.కన్నా, సెక్షన్ సూపర్వైజర్ ఎస్.జానకి రామరావు, మై హోం జ్యువెల్ అపార్ట్మెంట్ టవర్స్ వెల్ఫేర్ అసోసియషన్ కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన డిసిసి ప్రధాన కార్యదర్శి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ వాసర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వెంకట్ రెడ్డి భార్య అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహానకి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యాన్ని చెప్పి అంత్యక్రియలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి వారి వెంట సంజీవ రెడ్డి వెంకట్ రెడ్డి ప్రకాష్ పటేల్ పిఎసిఎస్ డైరెక్టర్ ఎసప్ప బాబు పటేల్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి దివాకర్ రెడ్డి విఠల్ రెడ్డి సంగ్రామ్ గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘం కార్యాలయంలో కార్యవర్గ సమావేశం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలో ని రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం సంఘం చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సహకార సంఘం అభివృద్ధి పై మండలంలోని రైతులకు వానాకాలం పంటలకు కావలసిన ఎరువులపై ఇతర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘం బ్యాంకులో గతంలో గోల్డ్ లోన్ ఒక గ్రాము బంగారానికి 4200 ఉండగా 4700 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. వర్షాకాలం సీజన్ రైతులకు కావలసిన ఎరువులకు సరిపడా డీడీలు కట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు సరిపడా ఎరువులు తెచ్చేందుకు డీడీలు కటి రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని తీర్మానించినట్లు తెలిపారు. సొసైటీ లో సభ్యత్వం గతంలో 330 రూపాయల ఉండగా దానిని 1030 రూపాయలకి పెంచుతూ తీర్మానించడం జరిగిందన్నారు. ఈ గోల్డ్ లోన్, సభ్యత్వ రుసుములపై చేసిన తీర్మానాలు 1 జూలై 2024 నుండి అమలు అవుతాయని దీనిని ప్రతి రైతులు మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, డైరెక్టర్లు నలుసాని మోహన్ రెడ్డి, కొండ అంజయ్య, నా రోజు శ్రీనివాస్, దాసారం శోభ, జగన్ నాయక్, కాటం బాలయ్య, మేక మల్లేశం, దేవనూరి దేవదాసు, ఉట్కూరి మల్లేశం, సీఈఓ శ్రీధర్, స్టాఫ్ అసిస్టెంట్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్రాహుల్ రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం చిల్పిచేడు మండల తాసిల్దార్ కార్యాలయాన్నితహసీల్దారుతో ధరణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని కలెక్టర్ పరిశీలించి పరిష్కరించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ మేరకు మండల తహసిల్దార్లు రోజువారీగా విభజించుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు. అదనపు సమయం కేటాయించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముసాదిక్ డిప్యూటీ తాసిల్దార్ సింధుజ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# కళ్యాణాలక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే





నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మనూర్ నగల్గిద్ద నారాయణఖేడ్ నిజాంపేట్ సిర్గాపూర్ మండలలకి చెందిన101.మంది కళ్యాణాలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతు చెక్కులు అందుకున్న ప్రతి ఒక్క లబ్దిదారునికి అభినందనలు తెలిపారు లబ్ధిదారులు ఏ ఒక్కొరికి ఒక్క పైసా కూడా ఇవ్వవద్దని ఎవరైనా అడిగితే నా వద్దకు వచ్చి నేరుగా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు ఎమ్ఆర్ఓ లకు మరియు సిబ్బంది కూడా కళ్యాణాలక్ష్మి అప్లై చేసే ప్రాసెస్ లో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పంజ్ చేయాలని ఆదేశించారు ఇక పై బోగస్ అప్లికేషన్ లు నా దృష్టి కి వస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి తాలుక ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ వివిధ మండలాల ఎంఆర్ఓ లు వివిధ మండల మరియు గ్రామ లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీటీసీ కృష్ణను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ నూతన నిజాంపేట్ మండల్ ఏకైక కాంగ్రెస్ ఎంపీటీసీ మన్నె కృష్ణ గత ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా విజయవంతంగా ఐదు సంవత్సరాలు తన కర్తవ్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం బాచేపల్లి కాంగ్రెస్ నాయకులు అతని స్నేహితులు ప్రవీణ్ గౌడ్ శేకలి సుదర్శన్ పుట్టి సంగయ్య బాబ్యానాయక్ శ్రీను నాయక్ ఒగ్గు సాయి శంకర్ ఘనంగా సన్మానించడం జరిగింది

# పరామర్శ



నారాయణఖేడ్ మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని హంగిర్గ గ్రామానికి చెందిన గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మాల్శెట్టి తండ్రి బాపు మారుతప్ప ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని గురువారం వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మాల్గొండ నాయకులు బసవరాజ్ రామచందర్ తుకారం తుకారం తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

**మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి**
**సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు ధర్నా- కమిషనర్ కు వినతిపత్రం**
**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించే పి ఆర్ సి లో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జీతాలు పెంచాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 7 నెలలుగా వస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు. మన పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు 21000 రూపాయల జీతం ప్రతినెల ఇస్తున్న, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం చాలా తక్కువ వేతనం ఇస్తున్నారు అన్నారు. మార్కెట్లో విపరీతంగా నిత్యవసర సరుకులు పెరుగుతున్న మున్సిపల్ కార్మికులకు మాత్రం జీతాలు పెరగడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రెండో పిఆర్సి లో పెరిగిన ధరలకు మున్సిపల్ కార్మికులకు 26వేల రూపాయలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న పర్మినెంట్ కావడం లేదు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపాలిటీలో ఉన్న ప్రజలకు సేవ చేయడంలో మున్సిపల్ కార్మికులు ముందు ఉన్నారు. కరోనా సమయంలో కూడా వారి ప్రాణాలు లెక్క చేయకుండా ప్రజలకు సేవ చేసిన విషయం అందరికీ తెలిసిందన్నారు తక్షణమే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు అంజయ్య రవి బాల్రాజ్ శ్రీనివాస్ నర్సింలు రాజు దుర్గాప్రసాద్ లక్ష్మి మొగులమ్మ రుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీపై నిర్లక్ష్యం వద్దు కల్తీ చేస్తే కఠినచర్యలు తప్పవు : ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఫుడ్ సేఫ్టీపై నిర్లక్ష్యం వద్దు కల్తీ చేస్తే కఠినచర్యలు తప్పవు.ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ గురువారం నాడు పటాన్ చెరు మండలంలోని రుద్రారంలో వునటువంటి శ్రీ వశిష్ట ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (శ్రీ చైతన్య జూనియర్ కళాశాల)లో గాలా క్యాంటీన్ని అకస్మిత తనికీలు నిర్వహించారు. నాసిరకం ఆహార పదర్థాలను, తేదీ ముగిసిన ఆహార పదార్థాల ను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోటళ్లు, రెస్టారెంట్లు,బేకరీలు ,ఇతర ఆహార వ్యాపారులను హెచ్చరించారు . ఈ సందర్భముగా ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేందర్ మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి,, కమీషనర్ ఫుడ్ సేఫ్టీ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రభుత్వ నిబంధనలప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లా లో రుద్రారంలో వునటువంటి శ్రీ వశిష్ట ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (శ్రీ చైతన్య జూనియర్ కళాశాల) లోగల క్యాంటీన్ని తనికీలు నిర్వహించగా 50 కిలోల 6బాగులు ఇడ్లీ రవ్వ గడువు తీరి వుండటం, యాలకులు జాపత్రి కసూరి మేతి లేబుల్ లేకుండా ఉండటం, ఆహార నిర్వాహకులకు హెడ్ గేర్లు మరియు అప్రోన్స్ లేకపోవటం గమనించారు, ఫుడ్ హ్యాండ్లర్‌లకు వైద్య ధృవీకరణ మరియు పరిశుభ్రత శిక్షణ లేకపోవటం, ప్రాంగణంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ ప్రదర్శింపకబడపోవటం, ఆర్వో వాటర్ ప్లాంట్ వుండటం గమనించారు కని నీటి విశ్లేషణ నివేదిక లేకపోవటం గమనించారు, వంటగధి లో నేల మీద వున టైల్స్ విరిగిపోయి అందులోకి నీరు చేరటం, తెగులు నియంత్రణ నిర్వహణ లేకపోవటం వంటివి గమనించారు, నోటీసు జారిచేసినటు తేలిపారు మరియు నమూనాలు సేకరించి ల్యాబ్ కి పంపబడ్డీంధీ అని తేలిపారు.

# జాలపల్లిలో సీజ్ చేసిన ఇసుక వేలం వేసిన రెవెన్యూ అధికారులు



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో మంగళవారం చేర్యాల సిఐ ఎల్ శ్రీను రెవెన్యూ సిబ్బందితో పోలీస్ సిబ్బందితో కలిసి ఇసుకను సీజ్ చేసి తహసిల్దార్ శ్యామ్ కి అప్పగించగా అట్టి 150 ట్రిప్పుల ఇసుకను గురువారం దూల్మిట్ట రెవెన్యూ అధికారులు గురువారం వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్యామ్ తెలిపిన వివరాల ప్రకారం వివిధ గ్రామాలకు చెందిన 27 మంది ఈ వేలం పాటలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ వేలం పాట ద్వారా 150 ట్రిప్పుల ఇసుకకు రెండు లక్షల 65 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ యొక్క ఆదాయాన్ని ప్రభుత్వ ఎస్టిఓ ఖజానాలో జమ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆర్ఐ ఐలయ్య పోలీస్ అధికారులు హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి, కానిస్టేబుల్ రవి, రత్న పరుష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 20న గీతం 15వ స్నాతకోత్సవం




పటాన్ చెరు మేజర్ న్యూస్ ; గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ 15వ పట్టాల ప్రదానోత్సవం (స్నాతకోత్సవం) జులై 20, 2024న (శనివారం) నిర్వహించనున్నట్టు గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ వెల్లడించారు. గీతం హైదరాబాద్ ప్రాంగణంలో ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్ కోర్సులను 2023-24 విద్యా సంవత్సరం నాటికి పూర్తిచేసిన విద్యార్థులు, డిగ్రీలు పొందడానికి అర్హులని, అందుకోసం జులై 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం గీతం వెబ్ సైట్ www.gitam.edu ను సందర్శించాలని రిజిస్ట్రార్ సూచించారు.

# సూర్య, ఎఫెక్ట్

# గ్రామాలన్ని శుభ్రం

**-పారిశుద్ధ్యం తొలగించాల్సిందే**
**-అపరిశుభ్రం కనిపించవద్దు**
**-ప్రజలు పరిశుభ్రత పాటించాలి**
**-కార్యదర్శులకు ఎంపీడీఓ ప్రత్యేక ఆదేశాలు**



జగదేవపూర్,మేజర్ న్యూస్ : ప్రత్యేక అధికారుల పాలనలో మృంగ్యంగా మారిన గ్రామ పాలన గాడిన పెట్టేందుకు చర్యలు చేపడుతున్నామని ఎంపీడీఓ యాదగిరి అన్నారు.గత కొన్ని నెలలుగా గ్రామాల్లో పారిశుభ్రం పారిశుభ్రం ఎక్కడి అక్కడా చెత్త, చెదారం ఎక్కడి అక్కడా పేరుకుపోయి గ్రామాలన్ని కంపు కొడుతున్న నేపథ్యంలో ప్రజలు రోగాలు పడి ఇబ్బందులు ఎదురవ్వడంతో క్రమంలో మంగళవారం రోజున ,సూర్య ,తెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎంపీడీఓ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక ఆదేశాలను జారీచేశారు. ఈ సందర్భంగా వారు మండలంలోని అన్ని గ్రామాలల్లో ఎక్కడా అపరిశుభ్రం కనిపించకూడదని మోరీలల్లో బ్లీ చింగ్ పౌడర్, పిచ్చి మొక్కలు తొలగించాలని దోమలకు ఫాగింగ్ చేయాలని ఆదేశాలను జారీ చేస్తూ పలు గ్రామాలను సందర్శించారు. వారితో పాటు పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్తికావచ్చిన మిషన్ భగీరథ పనులు

**ట్యాంక్ టెస్టింగ్ ప్రక్రియలో బయటపడ్డ చిన్నచిన్న లీకేజీలు**
**లీకేజీలను గ్రోవింగ్ చేస్తామని వెల్లడించిన మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడలో శాశ్వత తాగునీటిని అందించే దిశగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణాలు దాదాపు పూర్తయ్యాయి.మెగా ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న మిషన్ భగీరథ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. 20 లక్షల లీటర్లతో సర్వీస్ రోడ్డు పక్కన ఒక ట్యాంక్ ఏర్పాటు చేయగా, 25 లక్షల లీటర్ల సామర్థ్యం గల మరో ట్యాంకు కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేశారు. కొత్త బస్టాండ్ దగ్గర ట్యాంక్ టెస్టింగ్ ప్రక్రియను గురువారం నిర్వహించగా మూడు, నాలుగు చోట్ల వాటర్ లీకేజీలు బయటపడ్డాయి.లీకేజీలపై మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాసులు వివరణ కోరగా.. ట్యాంక్ లో నీటి సామర్థ్యం పై టెస్టింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్రమంలో నాలుగు ఐదు చోట్ల లీకేజీలు కనిపించిన మాట వాస్తవమేనన్నారు.వీటిని గ్రోవింగ్ చేయించి పెయింట్ వేసి అందుబాటులోకి తెస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే 70 కిలోమీటర్ల మేర పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రాజెక్ట్ అంచనా వ్యయం 15 కోట్లు ఉంటుందన్నారు.వచ్చే నెలలో బొల్లారం మున్సిపల్ ప్రజలకు మిషన్ భగీరథ నీరు గడపగడపకి వచ్చేలా పనులను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

# నీట్ పరీక్షా నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి

▶▶ విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సంయుక్త డిమాండ్ ▶▶ నేడు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీల ఇళ్ళ ముట్టడి కార్యక్రమం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నీట్ పరీక్ష సమస్యపై దేశ ప్రధాని నరేంద్రమోడీ నిర్లక్ష్యపు వైఖరిని,నీట్ విద్యార్థుల సమస్యలపై ఇప్పటివరకు మాట్లాడని తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్లమెంట్ ఎంపీల తీరును నిరసిస్తూ యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ ఎంపీల ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్ ను బల్మూరి వెంకట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన నేతలు మాట్లాడుతూ..శుక్రవార రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీ ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని పెద్దఎత్తున నీట్ బాధిత విద్యార్థులను సమీకరించి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు పై చిత్తశుద్ధి లేని కేంద్ర ప్రభుత్వం నశించాలని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలు గా బీజేపీ హయాంలోనే టెస్టింగ్ ఏజెన్సీ లు పరీక్ష నిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందారని,వాటి మూలంగానే విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకం గా మారిందన్నారు. నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పుతూ మరల పరీక్షను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ కు నీట్ సమస్య పరిష్కారం కోరుతూ అపాయింట్మెంట్ కోరనున్నామని, వారు సానుకూలంగా స్పందించి ప్రతినిధి బృందంను ఆహ్వానిస్తారని వేచి చూస్తామన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నేతలు....

బల్మూరి వెంకట్ (ఎమ్మెల్సీ, ఎన్ఎస్.యు.ఐ. రాష్ట్ర అధ్యక్షుడు), కల్లూరు.ధర్మేంద్ర, నెర్లకంటి శ్రీకాంత్ (ఎ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్), మూర్తి (ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర కార్యదర్శి), డి. రామ కృష్ణ, మహేష్ (పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు), ఎండీ. జావీద్ (డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి), కె.ఎస్.ప్రదీప్ (పి.వై.ఎల్.రాష్ట్ర అధ్యక్షుడు),

## ఫ్లూ వ్యాక్సినేషన్ - వర్షాకాలంలో అవసరమైన రక్షణ కవచం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : కాలం సమీపిస్తున్నందున, ఫ్లూ వ్యాక్సినేషన్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం అత్యవసరం. పెరిగిన జనాభా సాంద్రత మరియు ఫ్లూ వ్యాప్తికి సంభావ్యత కారణంగా హైదరాబాద్ వంటి పట్టణ కేంద్రాలు ఈ కాలంలో అధిక ప్రమాదాలను ఎదుర్కొంటున్నాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నుండి ఇటీవలి డేటా వర్షాకాలంలో ఫ్లూ కేసుల పెరుగుదలను సూచిస్తుంది అని అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, చిల్డ్రన్ డాక్టర్ కె.కె. దుర్గా ప్రసాద్, అన్నారు ఇది ఆసుపత్రిలో చేరడం మరియు సమస్యల పెరుగుదలకు దారితీస్తుంది. ఫ్లూ వ్యాక్సినేషన్ ఇన్ఫ్లుఎంజా వైరస్‌లకు వ్యతిరేకంగా కీలకమైన నివారణ చర్యగా నిలుస్తుంది. రుతుపవనాల ప్రారంభానికి ముందే టీకాలు వేయడం ద్వారా, వ్యక్తులు ఫ్లూ మరియు దాని సంబంధిత సమస్యలను సంక్రమించే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. హైదరాబాద్‌లో, ఆరోగ్య అధికారులు వివిధ జనాభాను లక్ష్యంగా చేసుకుని ఫ్లూ వ్యాక్సినేషన్ ప్రచారాలను ముమ్మరం చేశారు, ఫలితంగా టీకా కవరేజీ మెచ్చుకోదగిన స్థాయిలో పెరిగింది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నుండి ఇటీవలి గణాంకాల ప్రకారం, ఫ్లూ వ్యాక్సినేషన్ కవరేజ్ గత సంవత్సరంలోనే 20 శాతం పెరిగింది, అర్హులైన జనాభాలో రికార్డు స్థాయిలో 65 శాతానికి చేరుకుంది. మహిళలు మరియు పిల్లల కోసం అంకురా హాస్పిటల్‌లో, హాని కలిగించే జనాభాను, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మరియు చిన్న పిల్లలను రక్షించడంలో ఫ్లూ వ్యాక్సినేషన్ యొక్క కీలక పాత్రను మేము నొక్కిచెప్పాము. ఈ సమూహాలలో ఫ్లూ రోగనిరోధక శక్తిని నిర్ధారించడం అనారోగ్యం సంభవనీయతను తగ్గించడమే కాకుండా వర్షాకాలంలో ఆరోగ్య సంరక్షణ వనరులపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అదనంగా, విస్తృతమైన టీకా ప్రయత్నాలు కమ్యూనిటీ స్థితిస్థాపకతను నిర్మించడానికి దోహదం చేస్తాయి, కుటుంబాలు మరియు సంఘాలలో ఫ్లూ వైరస్‌ల వ్యాప్తిని తగ్గించడం.ముగింపులో, హైదరాబాద్ వర్షాకాలం కోసం సిద్ధమవుతున్నందున, ఫ్లూ వ్యాక్సినేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వడం అనేది కీలకమైన ప్రజారోగ్య చర్యగా ఉద్భవించింది. విస్తృతంగా వ్యాక్సినేషన్‌ను ప్రోత్సహించడం మరియు దాని ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం ద్వారా, హైదరాబాద్ కాలానుగుణ ఫ్లూని సమర్థవంతంగా ఎదుర్కోగలదు మరియు దాని నివాసితుల శ్రేయస్సును నిలబెట్టగలదు. ఈ వర్షాకాలంలో ఆరోగ్యవంతమైన మరియు స్థితిస్థాపకంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు మన ప్రయత్నాలలో ఐక్యంగా ఉందాం.

# ప్రజా అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఆనకట్టలాంటి అండర్ పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టవద్దు

### జిహెచ్ఎంసి కార్పోరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిజయవాడ జాతీయ రహదారి రోడ్డు అభివృద్ధిలో భాగంగా వనస్థలిపురం పనామా చౌరస్తా దుర్గా విలాస్ హోటల్ నుండి ఆటోనగర్ వరకు నిర్మిస్తున్న అండర్ పాస్ రోడ్డు నిర్మాణం పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్, మన్సూరాబాద్ కార్పోరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి బిజెపి నాయకులతో కలిసి అడ్డకున్నారు. విజయవాడ జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా అండర్ పాస్ రోడ్డుకు సంబందించిన పూర్తి వివరాలు ఆర్ అండ్ బి శాఖ అధికారులు ప్రజలకు వివరించిన తర్వాతనే పనులు చేపట్టాటలని ఈ సందర్భంగా కార్పోరేటర్ అధికారులను డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి పరిధి అయిన ఈ ప్రాంతంలో పిల్లర్లతో కూడినటువంటి ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని మట్టితో కూడిన ఎత్తయిన రోడ్డుకు ఇరువైపులా ప్రహరీ నిర్మాణం వల్ల వ్యాపారాలకు అంతరాయం, కాలనీలకు కనెక్టివిటి రోడ్లు లేక పోతె ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయన్నారు. ప్రజల అభిప్రాయాలను ఆర్ అండ్ బి శాఖ అధికారులు పరిగణలోకి తీసుకోవాలని ప్రజలకు ఈ ప్రాజెక్టుకు సంబందించిన పూర్తి వివరాలు తెలపాల్సిన అవసరం ఉందని లేదంటే పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, బిజెపి ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నూతి శ్రీనివాస్, తడకమళ్ల విజయ్‌కుమార్, బండారి భాస్కర్, మునగాల హరీష్‌రెడ్డి, ముత్యంరెడ్డి, ఎల్లారెడ్డి, కవతారెడ్డి, కడారి యాదగిరి, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

# గురుకులాల్లో స్పెషల్ కోటా ఇవ్వాలి

### విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బి. రాజశేఖర్, కార్యదర్శులు బి. జగదీశ్వర్,గండ్ర నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, ఎం.రమేష్ తదితరులు గురువారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ను కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది..క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని, ఒక రకంగా అటు ప్రభుత్వంతో ప్రజలతో ఉంటూ సర్వీసు చేస్తున్న వారి జాబితా లో జర్నలిస్టులు ప్రధానంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు తక్కువ జీతాలు ఉండటం తో ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని ఫెడరేషన్ నేతలు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యను అందిస్తోందని, అయితే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని విజ్ఞప్తి వారు కోరారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్?, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యులర్? జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం తరపున తమవంతు సహకారం అందించాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలని సంఘం నాయకులు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కోరారు. గురుకుల విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక కోటా ద్వారా సీట్లు కేటాయించాలని కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

# బిఆర్ అంబేద్కర్ సమకాలికుడు బొజ్జా తారకం

### రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య



హిమాయత్‌నగర్,మేజర్ న్యూస్ : పీడిత ప్రజల గొంతుక, హక్కుల దిక్సూచి బీఆర్.అంబేద్కర్ సమకాలీకుడు బొజ్జ తారకం అని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య కొనియాడారు. న్యాయవాదిగా, హక్కుల కార్యకర్తగా, రచయితగా ఆయన సమాజానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బొజ్జ తారకం ట్రస్ట్ ఆధ్వర్యంలో బొజ్జ తారకం 85వ జయంతి సందర్భంగా ఆయన తెలుగులో అనువదించిన బుద్ధుని ప్రవచకం, బొజ్జా తారకం వ్యాసాలు ఆయన సతీమణి డాక్టర్ బి.విజయభారతి రచించిన స్వతంత్ర భారత దేశం స్త్రీలకు గుప్పెడు దూళినే మిగిలిందా వ్యాస సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన జస్టిస్ జి.చంద్రయ్య మాట్లాడుతూ బొజ్జ తారకంను గురువుగా భావించానని, ఆయన చేసిన రచనలు నేడు ఎన్నో వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఆయన రచనలు నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. సమస్యల పరిష్కారంలో, అత్యాచారాలను ఎదురించడంలో బొజ్జ తారకం నేటికి ఆదర్శమన్నారు. మానవ హక్కులను పరిరక్షించుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని కొనియాడారు. ప్రముఖ రచయిత్రి కొండవీటి సత్యవతి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవడానికి బొజ్జ తారకం ఎంతో కృషి చేశారని, ఆయన సతీమణి డాక్టర్ విజయభారతి తన రచనల ద్వారా మహిళలను చైతన్యవంతం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి డాక్టర్ శిఖామణి అధ్యకత వహించగా ప్రొఫెసర్ జి.సత్యనారాయణ, ప్రొఫెసర్ రాణి, మాజీ జిల్లా జడ్జి నిమ్మ నారాయణ, బొజ్జ తారకం ట్రస్ట్ ప్రతినిధి గనుమల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొజ్జ తారకం సతీమణి డాక్టర్ విజయభారతిని జస్టిస్ జి.చంద్రయ్య శాలువతో సత్కరించారు.

## ఆల్వాల్ సి. ఐ., రాహుల్ దేవుడును సత్కరించిన బీజేపీ నాయకులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఉత్తమ పోలీస్ సేవ పథకం పొందిన ఆల్వాల్ సి. ఐ., రాహుల్ దేవుడు ను ఆల్వాల్ భారతీయ జనతా పార్టీ నాయకులు స్టాక్ స్టేషన్ లో షాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో దండుగుల వెంకటేష్, గోపి, రవి, కిరణ్, దేవయ్య, మురళి, ఆనంద్, మల్లీకార్జున్ యాదవ్, అజిత్, సాయి, ప్రదీయో, సుదర్శన్, పద్మను పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలు పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఖైరతాబాద్ నియోజకవర్గం లోని హిమాయత్ నగర్ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 14 లో గల పి ఆర్ విద్యాలయ గవర్నమెంట్ స్కూల్ లో పి జె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పి.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్) కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత గారు, అధ్యాపకుల తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముజ్జులాల గారు (ఖైరతాబాద్ నియోజకవర్గం మైనార్టీ చైర్మన్),దిలీప్ రాజ్ రెడ్డి గారు, జావిద్ గారు, కమల గారు, ఫారుక్ గారు, శివ గారు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించని అధికారులు తప్పుకోవాలి

## - జలమండలి డిజిఎం, మేనేజర్లపై జిఎంకు ఫిర్యాదు - కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : డివిజన్లో ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ నాయకులతో కలిసి హిమాయత్ నగర్ జలమండలి కార్యాలయంలో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లతో కలిసి నిరసన తెలిపారు. ఈ మేరకు గురువారం జలమండలి జిఎం రామకృష్ణకు డీజీఎం సన్యాసిరావు మేనేజర్ మహేందర్ రెడ్డి లపై ఫిర్యాదు చేశారు. డివిజన్లో వాటర్ వర్క్స్ పనులు ఎక్కడ సక్రమంగా జరగడం లేదంటూ ఆక్రోశాన్ని వెలిబుచ్చారు. కాంట్రాక్టర్లు ప్యాచ్ వర్క్ లు చేయక పైపులైన్లు, మ్యాన్ హోల్స్, డ్రైనేజ్ లైన్లు పొంగిపొర్లుతున్నాయని అన్నారు. వర్షాలకు తోడు అధికారుల పనితీరు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భగ్గు మన్నారు. డీజీఎం, మేనేజర్లు ప్రజాప్రతినిధుల ఫిర్యాదులకు సరిగా స్పందించడం లేదని అన్నారు. పనిచేయని అధికారులు తమ డివిజనకు అవసరం లేదని తెలిపారు. ప్రజల కోసం అధికారులు ప్రజాప్రతినిధుల ఫిర్యాదులకు స్పందించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. లేనిపక్షంలో అధికారులు మరో ప్రాంతానికి వెళ్లవచ్చునని కార్పొరేటర్ నొక్కి చెప్పారు. అధికారులతో సమస్యలు పునరావృతం అవుతే తాము తీవ్రస్థాయిలో స్పందించాల్సి వస్తుందని జి రామన్ గౌడ్ హెచ్చరించారు. అనంతరం దత్తాత్రేయ నగర్ లోని నాలా గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. బస్తీలో రిటైనింగ్ వాల్ అసంపూర్తిగా ఉండడంతో మురుగునీరు బస్తీల్లోకి రావడాన్ని జిహెచ్ఎంసి అధికారులకు చూపించారు. త్వరలో రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేసి బస్తీ వాసుల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు కుంటు పడిన గుడి నిర్మాణ పనులను , కలుషిత మంచినీటి సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలంటూ కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈ ఈ పేర్రాజు, డీఈ ప్రవీణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రాము, డి ఈ జగదీష్ ,ఏఈ శ్యాంసుందర్, నాయకులు మహేష్, సర్పరాజ్, వసి, ఫరూక్, కమల రాజేష్ సింగ్, వి శ్రీహరి, తుల్జారాం, జగదీష్ ,హితేష్ ,ఖలీల్ ,జైస్వాల్, జాకీ, పూర్ణచందర్, తాజా?, పురుషోత్తం ,అభిషేక్ ,నదీ మ్, జోసఫ్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

## - కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:చంపాపేట్ డివిజన్ లోని బైరమల్ గూడ సాయి నాగర్ కాలనీ జిహెచ్ఎంసి నిధులు రూ.60 లక్షలతో జరుగుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను గురువారం కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
వరద నీటి నివారణ కొరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు భాగంగా బైరమల్ గూడ సాయి నాగర్ కాలనీ నందు వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు ఇండ్లలోకి ప్రవేశించడం జరుగుతుంది అని వరద నీటి కాలువ నిర్మాణం పనుల మొదలుపెట్టారు. బైరమల్ గూడ సాయి నాగర్ కాలనీ వాసులతో కలిసి పర్యటించి నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకుని, నాణ్యత లోపం లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనుల్లో నేపథ్యంలో కాలనీ వాసులకు కొన్ని ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది. దానికి కాలనీవాసులు అధికారులకు తమ సహాయ,సహకారాలు అందించి అభివృద్ధిలో మీ యొక్క తోడ్పాటు అందివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, కాలనీ ప్రెసిడెంట్ బలరాజ్, కాలనీ వాసులు రాములు, శ్రీనివాస్, పెంట్య, లింగయ్య, బీజేపీ సీనియర్ నాయకులు బల కృష్ణ రెడ్డి, శ్రవణ్, వెంక టేష్, వేణుగోపాల్, రవి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్ఎంఏ టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రముఖుల జన్మదిన, సంస్మరణ కార్యక్రమాలు



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్ఎంఏ టీ) మరియు జయ సూర్య పొట్టి శ్రీరాములు (జే ఎస్ పి ఎస్) హోమియోపతి మెడికల్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కంటిన్యూస్ మెడికల్ ఎడ్యుకేషన్ (సి ఎం ఈ)లో భాగంగా శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ జన్మదినోతవం మరియు ప్రముఖ సంఘసంస్కర్త తిమినాబాయ్ దాగే సంస్మరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం రామంతపూర్ లో జరిగిన ఈ వేడుకలకు జేఎస్పిఎస్ హోమియోపతిక్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ లింగరాజు అధ్యక్షత వహించారు. ఈ వేడుకలలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, దేమినాభాయ్ ధగే చిత్రపటాలకు ప్రముఖ వైద్యు లు నమస్కరించి తమ అభిమానాన్ని చాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ పి రజినీ చందర్ క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీస్ (సి ఓ పి డి) గురించి వివరంగా ఉపన్యాసించారు. ప్రముఖ సంఘ సంస్కర్త తిమినాబాయి ధగే సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ హోమియోపతి వైద్యులు, ఆయుష్ పూర్వాదనపు సంచాలకులు డాక్టర్ జి జనార్దన్ రెడ్డి ఊపిరితిత్తుల వ్యాధుల్లో హోమియో ఔషధాల ఉపయోగాలు గురించి స్మారకోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎంఏ టీ అధ్యక్షులు డాక్టర్ గోపాలకృష్ణ స్వాగతం ఉపన్యాసం చేసి వైద్యులను, విద్యార్థులను ఆహ్వానించారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ దుర్గాప్రసాదరావు అసోసియేషన్ నిర్వహించే నిరంతర కార్యకలాపాలు, ఉచిత వైద్య సేవలు గురించి విపులంగా తెలియజేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నగరములోని వివిధ హోమియోపతి కళాశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా హెచ్ఎంఏటీ ద్వారా ప్రముఖులచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు



# నూతన వీధి దీపాల పోల్‌ను ఏర్పాటు చేయాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రతిరోజు రాత్రి వేళలో డివిజన్లోని కాలనీలో వీధిదీపాల పోల్ పరిశీలించాలని సంబంధిత అధికారుల ఆదేశం ఇవ్వడం జరిగింది.గురువారం ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి డివిజన్లోని పలు కాలనీలలో వీధిదీపాల సమస్యల గురించి ఈఈఎస్ఎల్ అధికారులతో మరియు జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్తో కలిసి సమక్షం నిర్వహించడం జరిగింది.ఎలక్ట్రికల్ అధికారులకు కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి డివిజన్లో నూతన వీధి దీపాలు పోల్ అవసరం ఉందని తెలియజేశారు.ఈ సమావేశంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, ఏఈ, నరసింహ, ఈఈఎస్ఎల్ డిపార్ట్మెంట్, ఏఈ హకీమ్, రహీం పాల్గొన్నారు.

# సర్కిల్ 12లో పర్యటించిన జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి



ఖైరతాబాద్, మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ జోన్ లోనూతనంగా చార్జి తీసుకున్న జోనల్ కమిషనర్ అనురాగ జయంతి బల్కంపేట బోనాల, గోల్కొండ బోనాలలు ఘనంగా నిర్వహించాలని పలు సమస్యలపై నిర్వాహకులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం సర్కిల్ 12 లో మెహదీపట్నం మల్లేపల్లి,వార్డ్ 76ప్రాంతంలో కలియతిరి గారు.ఈ ప్రాంతంలోని షాపులో వద్ద గాని రోడ్డుపైన గాని ఎలాంటి చెత్తాచెదారం కనపడకుండా చూడాలని నగరాన్ని శుభ్రంగా ఉంచాలని శానిటేషన్ వర్కర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలోసర్కిల్ 12 డిసి నాగేశ్వరరావు, ఏఎంహెచ్ డాక్టర్ విజయ్ రామ్మోహన్ రావు. పాల్గొన్నారు.

# 'వికలాంగుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు'

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక పిలుపు...



ముషీరాబాద్,మేజర్న్యూస్ : వికలాంగుల విద్యా స్థితిగతులు ప్రభుత్వం పాత్ర– అంశంపై బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సదస్సు జరిగింది. హెలెన్ కెల్లర్ 144వ జయంతిని పురస్కరించుకుని ఈకార్యక్రమం జరిగింది. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కే.వెంకట్ సంస్థ అధ్యక్షులు నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. రమీజాబీ మెమోరియల్ అవార్డును ప్రదానం చేసారు. ఉమర్‌ఖాన్, ముత్తినేని వీరయ్య వర్మ, శంకర్ , డా.కే.నాగేందర్, డా.ఇమాద్ ఖాన్, ఏ.నాగేశ్వర్, ఆర్ఎల్‌మూర్తి,ఎం.అడివయ్య, ఆర్.వెంకటేశ్, జి.వెంకట్రావ్‌లు అతిథులుగా పాల్గొన్నారు.వికలాంగుల కోసం ప్రత్యేక విద్యాపాలసీ ఏర్పాటు చేయాలని వక్తలు కోరారు.నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేసి వికలాంగుల విద్యకోసం కృషిచేయాలని కోరారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని నేతలకు సూచించారు.

# సుప్రభాతం 1230 ప్రదర్శన....



ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃజూలై 5న 'సుపభాతం' నాటికను ప్రదర్శిస్తున్నారు. రచన నటన నిర్వహణ దర్శకత్వం రవి అండ్ రవి సంస్థ అధినేత మాడుగుల కృష్ణమోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. 40యేళ్ళుగా ఈ సంస్థ ద్వారా 1230 సార్లు ప్రదర్శిఃచామన్నారు. .ఈ నాటికను రెండు తెలుగు రాష్ట్రాల్లో 2వేల సార్లు ప్రదర్శించాలని సంకల్పించిన్నట్లు తెలిపారు.

సూర్య



# మహిళ కడుపు నుంచి అండాశయ తిత్తి తొలగింపు

**– తిత్తిని తీసివేసిన మెడికవర్ ఆసుపత్రి వైద్యులు**






రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : అతి పెద్ద అండాశయ తిత్తిని మహిళ కడుపు నుంచి మెడికవర్ వైద్యులు తొలగించారు. శ్వాస తీసుకోవటంలో తీవ్రమైన ఇబ్బంది, నడవలేకపోవడం, పొత్తికడుపు పెద్దగా మారటం వంటి సమస్యలతో 40 ఏళ్ల మహిళ సోమవారం ఉదయం రామచంద్రాపురం పట్టణం అశోక్ నగర్ లోని మెడికవర్ హాస్పిటల్స్‌కు వచ్చిన వెంటనే తదుపరి పరీక్షల కోసం ఆమెను హాస్పిటల్ లో చేర్చుకున్నారు. ఆమెకు చేసిన స్కానింగ్ లో పొత్తికడుపు నుండి బొడ్డు ప్రాంతం వరకు పెద్ద తిత్తి (సిస్ట్) ఉన్నట్లుగా గుర్తించటం జరిగింది. ఇది చాలా పెద్ద అండాశయ తిత్తి. జననేంద్రియాల పరీక్షలో, గర్భాశయం సాధారణంగా ఉన్నట్లు గుర్తించబడింది. తిత్తి ద్రవ్యరాశి కారణంగా కుడి ఫోర్నిక్స్ లేకుండా పోయింది. కణితి గుర్తులు సాధారణ పరిమితిలో ఉన్నాయి. కుడి వైపు ఒక పెద్ద అడ్నెక్సల్ తిత్తి కనిపించింది. ఎడమ అండాశయం ఎటువంటి అసాధారణతను చూపలేదు, శస్త్రచికిత్సకు సంబంధించిన అన్ని ఇతర పరీక్షలు సాధారణ పరిమితుల్లోనే ఉన్నాయని సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ మిధున కెఎస్ అన్నారు. ఆమెకు ఆపరేషన్ చేయటంతో పాటుగా క్యాన్సర్ అవకాశాలను తోసిపుచ్చారు. తొలగించబడిన అతిపెద్ద తిత్తి ఇదేనని వైద్య బృందం పేర్కొంది. దీనిని తొలగించటం కోసం ఓపెన్ సర్జరీ చేశారు. టోటో పద్ధతిలో ఈ తిత్తి తొలగించబడింది. రోగి తిత్తి 10 కిలోల బరువు ఉంటుంది. ఓపెన్ సర్జరీ ద్వారా దాదాపు 45 నిమిషాలలో ఈ తిత్తి తొలగించబడినది. అతి పెద్ద తిత్తి. మెడికవర్ హాస్పిటల్స్, అశోక్ నగర్ బ్రాంచ్‌లో చివరిగా తొలగించబడిన తిత్తి పరిమాణం 15 సెం.మీ మాత్రమే కాగా ఈ తిత్తి పరిమాణం 17లీ16లీ11సీఎంగా ఉందని డాక్టర్ మిధున అన్నారు. శస్త్రచికిత్స జరిగిన రోజు సాయంత్రం రోగిని నడిపించామని, మరుసటి రోజు పూర్తి ఆహారం తీసుకోవడం ప్రారంభించారని డాక్టర్ మిధున చెప్పారు. చాలా మంది మహిళలు కాస్త కడుపు నొప్పి ఉండి పీరియడ్స్ రెగ్యులర్‌గా ఉండటంతో సమస్యను గుర్తించలేరు. దురదృష్టవశాత్తూ కొందరికి ఇది క్యాన్సర్‌గా మారవచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. సాధారణంగా రుతుక్రమం ఆగిన లలో లేదా యుక్తవయస్సులో ఉన్న బాలికలలో తిత్తులు కనిపిస్తాయి అని డాక్టర్ మిధున చెప్పారు. ఆరు నెలల క్రితమే రోగికి పొట్ట పెరగటం ప్రారంభమైనది. అయితే ఆమెకు 2 సంవత్సరాల క్రితమే శస్త్రచికిత్స సూచించారు కానీ, ఇబ్బందికర లక్షణాలు లేకపోవటంతో ఆమె దానిని విస్మరించారని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.

# నర్సరీలను, మిషన్ భగీరథ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని సలాక్ పూర్, మరుమాముల, ధర్మారం గ్రామాలలో గ్రామపంచాయతీ రికార్డులను నర్సరీలను మిషన్ భగీరథ సర్వే ను గురువారం ఎంపీడీవో రామ్మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ సర్వేలో మిగిలి ఉన్న నల్ల కనెక్షన్లను రేపటిలోగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించినట్టు తెలిపారు. ఉపాధి హామీ జాబు కార్డుల అప్డేట్ ఉపాధి హామీ ఏడు రిజిస్టర్లు గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. అనంతరం ధర్మారం గ్రామంలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కిరణ్, రేణుక, అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ లు, ధర్మారం ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కల్కి సినిమా విడుదల సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న ప్రభాస్ ఫ్యాన్స్

**–పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ శివరాజ్ పాటిల్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కల్కి సినిమా విడుదల సందర్భంగా ఈరోజు గురువారం నాడు ప్రభాస్ ఫ్యాన్స్ మహేశ్వరి థియేటర్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మరియు టిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్ విచ్చేసి ప్రభాస్ ఫ్యాన్స్ సున్నం రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. చింత గోపాల్ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ ప్రభాస్ హీరోగా నటించిన కల్కి చిత్రం చిత్ర పరిశ్రమలోనే భారీ విజయం సాధించి రికార్డులు బద్దలు కొడుతుందన్నారు. ప్రభాస్ అభిమాని సున్నం రాము మాట్లాడుతూ టిఆర్ఎస్ యువ నాయకులు పట్నం రవితేజ హీరోప్రభాస్ సినిమా విడుదలైన అయిన సందర్భాలలో ప్రభాస్ ఫ్యాన్స్ అయినటువంటి మాకు సహాయ సహకారాలు చేస్తూ మమ్మల్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. హీరో ప్రభాస్ నటించిన ప్రతి సినిమా కూడా పట్నం రవితేజ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ వారు చెప్పిన విధంగా సినిమా రికార్డు బద్దలు కొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ వేణు నరేష్ విష్ణు వీరేశం ముజ్జు ప్రభాస్ ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాసామర్థ్యాలు మెరుగుపడాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాసామర్థ్యాలు మెరుగుపడాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్అధికారులను ఆదేశించారుగురువారం చిల్పిచేడు జిల్లా పరిషత్ పాఠశాల అంగన్వాడి కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు కలెక్టర్ చిల్పిచెడు జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు పిల్లలు చదువులో వెనుకబడినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తించారు. వెంటనే ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ సబ్జెక్టుల వారీగా బోధన నైపుణ్యాలు మెరుగుపడాలని తద్వారా పిల్లలకు ఉత్తమ ఫలితాలు ఉంటాయని చెప్పారు ఒక నెల గడువులోపు బోధనా విధానాల్లో మార్పు రావాలని మళ్లీ క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థుల సామర్థ్యాల్లో వ్యత్యాసం కనపడకూడదని ఆదేశించారు.అనంతరం చిల్పిచెడు గ్రామంలోపర్యటించి బడి బయట పిల్లలు ఎవరైనా ఉన్నారా స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి చిన్నపిల్లలకు అందుతున్న పౌష్టికాహారం వివరాలను సంబంధిత అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో మూడు సంవత్సరాలు నిండిన చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పాడి రైతులను మోసం చేయడం తగదు

**– సూపర్‌వైజర్‌లను పాలకేంద్రం గదిలో తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన రైతులు**
**– ఫ్యాట్ శాతం తక్కువగా ఉందని ఆందోళన**



కోహెడ మేజర్ న్యూస్ :పాడిరైతులను కరీంనగర్ మిల్క్ ప్రోడ్యూసర్ కంపెనీ మోసం చేస్తుందంటూ గురువారం కంపెనీ సూపర్‌వైజర్ కర్ణాకర్‌రెడ్డి, డాక్టర్ ప్రసన్నకుమార్‌లను పాలకేంద్రం గదిలో తాళం వేసి పాడిరైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మెనేజర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలరేటు భారీగా తగ్గించారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఆరు నెలలలో సుమారు 7 రూపాయలు తగ్గించారని పాల ప్యాకేట్‌ల రేటు, పెరుగు రేట్లు పలు రకాల పాల వస్తువుల రేట్లు భారీగా పెంచుకుంటు రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు. రైతులు మూగజీవులైన పశువులతో మెదిలి, సేవ చేసి పాలను ఉత్పత్తి చెస్తే కరీంనగర్ డైరీ వత్యాసంగా వ్యవహారిస్తుందన్నారు. విజయ, ముల్కనూర్ డైరీ రేట్లకు భిన్నంగా కరీంనగర్ డైరీ రేట్లు ఉన్నాయన్నారు. రైతులు మెనేజర్ శ్రీనివాస్‌రెడ్డిని చరవాణిలో సమాచారం అడగగా పొంతనలేని సమాచారం ఇచ్చారని పాడిరైతులు ఆసహనం వ్యక్తం చేశారు.

# తూప్రాన్ సిఐగా రంగకృష్ణ




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రంగ కృష్ణ బా ధ్య త లు స్వీకరించారు, ఈ సందర్భంగా నూతన సీఐ రంగ కృష్ణ మాట్లాడుతూ శాం తి భ ద్ర త పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహ కరించాలని ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందిస్తానని ఆయన తెలిపారు.